క్లుప్తంగా

మంత్రిని కలిసిన మాజీ సర్పంచ్



మహాముత్తారం: రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆదివారం హైదరాబాద్‌లో మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుధాటి రజిత సుగుణాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రామయ్య అక్షింతల ఊరేగింపు



వాజేడు: అయోధ్య రామయ్య అక్షింతలు ఆదివారం వాజేడు మండలానికి చేరాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు అక్షింతలను ఊరేగింపుగా గ్రామల్లో ప్రదర్శించారు. అక్షింతలు తీసుకువస్తున్న వారిని గ్రామస్తులు సాదరంగా భక్తిశ్రద్ధలతో ఆదరించి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. తమ గ్రామంలో ఉన్న రామాలయాల్లో అక్షింతలను భద్రపర్చారు.

నూతన కమిటీ ఎన్నిక



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపాలిటీ సుబాష్‌కాలనీలో ఆదర్శ పద్మశాలి సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ కమిటీ గౌరవఅధ్యక్షుడు గోరంటల విక్రమ్ సేన తెలిపారు. ఆదివారం పట్టణంలోని రామాలయం ఆవరణలో నిర్వహించిన కమిటీ సర్వసభ్య సమావేశంలో గత ఆర్థిక సంవత్సరం ఆర్థిక లావాదేవీలు సరిచూసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దుబాసి రాజయ్య, కోశాధికారిగా కూచన కిషన్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా చీకటి తిరుపతి, గుండేటి రమేష్, సహాయ కార్యదర్శులుగా కొట్ల అశోక్ కుమార్, వావిలాల మహేందర్, కార్యవర్గ సభ్యులుగా భూర్ల రమేష్, మామిడాల లక్ష్మణ్, పాసికంటి శ్రీనివాస్, సంగెం ర వీ ందర్, ప్రచార కార్యదర్శిగా తాళ్ల రంజిత్, గౌరవ సలహాదారులుగా రాజేంద్రప్రసాద్, కుసుమ కృష్ణమోహన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీఉన్నత పాఠశాలలో 1973–74వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అప్పటి గురువులు, తోటి విద్యార్థులు మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకురాలని రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వృద్ధాప్యంలో కలుసుకున్నప్పటికి చిన్ననాటి మధుర స్మృతులను నెమరవేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ఎండి సర్వర్, గౌరోజు చంద్రమౌళి, వేముల ప్రతాప్ రెడ్డి, ఎస్.సాయన్నలను శాలువాలతో సన్మానించి మెమోంటోలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు బొల్లోజు కృష్ణమూర్తి, డాక్టర్ రేపల్లె శేషాంజన్, కొడకండ్ల వెంకటేశ్వర్లు, జిన్నా రాజేందర్, లోకల సమ్మయ్య, వెంకటయ్య, భిక్షపతి, వెంకటేశ్వర్లు, సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం



గీసుకొండ : గ్రేటర్ వరంగల్‌లోని 15వ డివిజన్ మొగిలిచర్ల శివారులోని ఎంసీజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు ఆదివారం సాయంత్రం స్థానిక సీఐ రామకృష్ణ బహుమతులను అందించారు. ఫైనల్ మ్యాచ్‌లో గెలిచిన కల్ట్ 11 టీంకు రూ.40 వేల నగదు, రన్నరప్‌గా నిలిచిన ఎం3 సొల్యూషన్ జట్టుకు రూ. 20 వేల నగదు బహుమతి అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా జహీరుద్దీన్ ఖలీద్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఎండీ సమీర్‌లు నిలువగా నిర్వాహకులు అఖిల్, నాగరాజు, అనిల్‌లు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి సహకరిస్తా..

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి రూరల్: పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: దేవాలయాల నిర్మాణాలకు తమ వంతుగా సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని నాగారం గ్రామంలో ఆంజనేయ దేవాలయం, అయ్యప్ప దేవాలయం నిర్మించ తలపెట్టిన స్థలంలో గ్రామస్తులు సమూహికంగా అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. ఈ పడిపూజకు ఎమ్మెల్యే హాజరై పడి వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాపడిపూజలతో ఎంతగానో శుభాలు కలుగుతాయని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. గ్రామంలో నిర్మించతలపెట్టిన ఆలయ నిర్మాణాలకు అన్ని విధాలా తన వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కన్నన్ పూజారి నాగరాజు శర్మ, పూజారులు తాంత్రిక పూజ నిర్వహించారు. కాటారం మండటానికి చెందిన కళాకారులు అలపించన భక్తి పాటలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అయ్యప్ప గురుస్వాములు బండారి రమేష్ (సురభి), ఆరెల్లి నరేందర్, సురిమిళ్ల శ్రీను, బండ బాపు, గంట దేవేందర్‌రెడ్డి, కొండపాక రాజేష్, రుద్రారం, నాగారం గురుస్వాములు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం



కాటారం: స్వామి వారికి పడి తీసుకెళ్తున్న దాతలు

కాటారం: మండల కేంద్రంలోని శ్రీ ఆనందధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా ఆదివారం మండల కేంద్రానికి చెందిన బోనాల శారద–ఉపేందర్ దంపతుల కుమార్తె మణిదీపిక పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. అంతకముందు మాలధారణ స్వాములతో కలిసి స్వామి వారికి పడి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు అశోక్‌గుప్త, ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు ప్రభాకర్, గురుస్వాములు ముస్కమల్ల సత్యం, తదితరరులు పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కులు కాపాడాలి



మంత్రి సీతక్కకు జ్ఞాపికను అందజేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: ఆదివాసీ హక్కులను కాపాడాలని పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కకు ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఏఐఏఈఎఫ్) నాయకులు ఆదివారం ములుగులో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సీతక్కకు జ్ఞాపికను అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలోని ఆదివాసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోటే రవి, రాష్ట్ర నాయకులు ఐలబోయిన వీరయ్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేగ పాపారావు, జిల్లా అధ్యక్షుడు పోడెం ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, నాయకులు పెనుక ప్రభాకర్, ముయ్యబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

‘మహా సరస్వతి శతకం’ ఆవిష్కరణ

కాళేశ్వరం: సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన రామంభజే శ్యామలం సాహిత్య బృందం ఆధ్వర్యంలో శ్రీమహాసరస్వతీ శతకాన్ని కవయిత్రి రంగరాజు పద్మ, రేవతి రచించారు. కాగా, మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీఆదిముక్తీశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సుముఖుని శతకమును దేవరాజుల శ్యామల, అమ్మా శతకమును మాడుగుల వనమాలలు ఆదివారం ఆవిష్కరించారు. కాళేశ్వరంలోని మహాసరస్వతీపైన ముద్రణ పొందిన తొలి శతకం కావటం విశేషమని కవి మాడుగుల నారాయణ మూర్తిశర్మ పేర్కొన్నారు. సింగితం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవధానులు గౌరీభట్ల రఘురామశర్మ, గౌరీశంకర్‌శర్మ, మాడుగుల భాస్కరశర్మ తదితరులు పాల్గొన్నారు.

‘నూతన’ సంబురాలకు ముస్తాబు



రంగులను కొనుగోలు చేస్తున్న మహిళలు



బేకరీలో సిద్ధం చేసిన కేకులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని బేకరీలు, స్వీట్ షాపులు, కూల్‌డ్రింక్‌షాపుల ఎదుట ముస్తాబు చేశారు. నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక ఆఫర్లను పెడుతూ ఆకర్షించుకుంటున్నారు. అంతేకాకుండా ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసేందుకు మహిళలు పోటీ పడుతున్నారు. రంగులు కొనుగోలు చేసేందుకు దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తోంది. చిన్నారులు వారి స్నేహితులకు గ్రీటింగ్స్ ఇవ్వడానికి పలు ఆకర్షించే బొమ్మలను కొనుగోలు చేసి అందించడం గమనార్హం. పల్లెలు, మండల కేంద్రాలు పండుగ వాతావరణం సంతరించుకుంది. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల ఎదుట విద్యార్థినులు రంగు రంగులతో ముగ్గులు వేసి న్యూ ఇయర్‌కు వెలకమ్ చెబుతున్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



రాంబాయమ్మను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది



ఉద్యోగి దంపతులకు సన్మానం చేస్తున్న అధికారులు

కాటారం: అంకితభావంతో పని చేసిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా ఆశ్రమ పాఠశాలల అకాడమిక్ కమ్యూనిటీ ముబలైజింగ్ అధికారి రవిశంకర్ అన్నారు. కాటారం మండలం మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న దయ్యం రాంబాయమ్మ పదవి విరమణ కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాంబాయమ్మను గజమాల, శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీఎంఓ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్ మాట్లాడుతూ.. రాంబాయమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రమ, దివ్యశ్రీ, శైలజ, శిరీష, పూర్ణచందర్, రమ,రజిత, శ్రీరాములు, కిష్టయ్య, సీఆర్టీయూ అధ్యక్షులు జైపాల్, జితేందర్‌నాయక్, రాంబాయమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాళేశ్వర దేవస్థానం ఉద్యోగి రిటైర్డ్‌మెంట్

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయంలో వంటస్వామిగా విధులు నిర్వర్తిస్తున్న నల్లగొండ వరప్రసాద్ ఆదివారం పదవి వరమణ పొందినట్లు ఈఓ మహేష్ తెలిపారు. 1991సంవత్సరంలో కాళేశ్వరం దేవస్థానంలో పాచక స్వామిగా విధుల్లో చేరగా, ఆయనకు 65సంవత్సరాల వయస్సు నిండిన నేపథ్యంలో పదవి విరమణ పొందారు. దీంతో దేవస్థానం కల్యాణ మండపంలో ఈఓ ఆధ్వర్యంలో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. వరప్రసాద్ దంపతులకు శాలువా కప్పి, స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు. స్వామివారి చిత్రపటం బహూకరించారు. అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త కామిడి రాంరెడ్డి, శ్యాంసుందర్‌దేవుడా, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు



ములుగు: కేక్ కట్ చేస్తున్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్

ములుగు: డిసెంబర్ 31 వేడుకలను జిల్లా వాసులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబురాలు చేసుకున్నారు. అర్ధరాత్రి వరకు వేడుకలు కొనసాగాయి. జిల్లా సమ్మక్క–సారలమ్మ కార్ యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు రేండ్ల సంతోష్ సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గట్టమ్మ వద్ద యువత, సంఘాల సభ్యులు భారీగా చేరుకొని సందడి చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, రేవంత్‌యాదవ్, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, చందూ, నాని, కమలాకర్, జయాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలమేలు కోరే ప్రభుత్వం

ఏటూరునాగారం: 2023 సంవత్సరంలో ప్రజలకు మేలు కోరే ప్రభుత్వం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, నూతన సంవత్సరం అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందజేస్తూ వారి అభివృద్ధికి దోహదపడుతామన్నారు.



కాటారం: కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు

మరింత జోష్‌గా పనిచేయాలి

రాబోయే ఏడాదిలో ఎంపీ ఎన్నికల కోసం మరింత జోష్‌గా పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఓటమిని రాబోయే గెలుపుగా భావించి ముందుకు వెళ్లాలన్నారు.

ముందస్తు నూతన వేడుకలు

కాటారం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాయత్రి జూనియర్ కళాశాలలో విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో యూత్ సభ్యులు కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఒకరికి ఒకరూ శుభాకాంక్షలు తెలుపుకొని ఆహ్లాదంగా గడిపారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



చిట్యాల: వాహనదారుడితో మాట్లాడుతున్న సీఐ వేణుచందర్, ఎస్సై రమేష్



టేకుమట్ల: వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

చిట్యాల: మద్యం తాగి వాహనాలు నడపొద్దని సీఐ దాసారపు వేణుచందర్, ఎస్సై జంగిలి రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహనాదారులను మద్యం తాగవద్దని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలను నడపడం మూలంగా ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని దీంతో వారి కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నాయని అన్నారు. వాహనాదారులు జాగ్రతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఏఎస్సై ఇంతియాజుద్దీన్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి, వాహన పత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలను నడిపితే ప్రమాదాల బారిన పడతారని, దీంతో ఆర్థికంగా, శారీరకంగా నష్టపోతారని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ సుమన్, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్ళు రాజు, సంతోష్, గంగరాజులు ఉన్నారు.



మహదేవపూర్‌లో..


మహదేవపూర్: మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బొమ్మాపూర్ క్రాస్ వద్ద ఎస్సై భవనిసేన్ ఆదివారం వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాజ్‌కుమార్



ములుగు: కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడిగా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన చెల్పూరి రాజ్ కుమార్ ఎన్నిక య్యారు. ములుగు మండలం ఇంచర్ల గట్టమ్మ ఆలయం సమీపంలోని కుమ్మరి సంఘం భవనంలో ఆశాడపు దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు నడికూడ జయంత్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి దయానంద్ పాల్గొని కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అసోషియేట్ అధ్యక్షుడిగా ఓదెల శరత్, గౌరవ అధ్యక్షుడిగా ఆశాడపు దేవేందర్, సలహాదారులుగా కొమురంపాలెం ధర్మారావు, ప్రధాన కార్యదర్శిగా నాంపెల్లి కృష్ణ, కోశాధికారిగా కొత్తపల్లి బాబురావు, ఉపాధ్యక్షులుగా విజయేందర్, కుమార్, మొండయ్యతో పాటు యూత్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పరుచుకున్న మంచు దుప్పటి



ఉదయం 9 గంటలకు లైట్లు వేసుకొని వస్తున్న వాహనదారులు

మహాముత్తారం: నాలుగు రోజుల నుంచి మండలంలో మంచు కురుస్తోంది. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల అయిన రహదారులు కనపడకుండా మంచు కురిసింది. దీంతో ఉదయం పూట గ్రామస్తులు, వృద్ధులు బయటికి వెళ్లడానికి జంకుతున్నారు. రహదారి వెంబడి వచ్చే వాహనదారులు దారి కనపడకుండా మంచు కురవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, రైతులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచి తొమ్మిది గంటల వరకు మంచు కురవడంతో పలువురు ఇబ్బందులు పడ్డారు.

ఓవర్‌లోడ్ తరలిస్తే చర్యలు



పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఇసుక లారీలు

వెంకటాపురం(కె): ఇసుకను ఓవర్‌లోడ్‌తో తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ అన్నారు. శనివారం రాత్రి ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఏడు లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండల పరిధిలోని మొర్రవానిగూడెం గ్రామ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుంగా చర్ల వైపు నుంచి వెంకటాపురం మండలాని అతి వేగంగా అజాగ్రత్తగా ఇసువ ఓవర్ లోడ్ తో వస్తున్న ఏడు లారీలను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ లారీలు చర్ల మండలం సుబ్బంపేట ర్యాంప్, కొండాపురం, మొర్రవాని గూడెం ర్యాంప్‌లకు సంబంధించినవిగా గు ర్తించి వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

సెల్‌ఫోన్ అప్పగింత



సెల్ ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై రమేష్

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బైరగాని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో అతడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించారు. సెల్‌ఫోన్‌ను గుర్తించి సహకరించిన హెడ్ కానిస్టేబుల్ సురేందర్, మహిళ కానిస్టేబుల్ కొమలను ఎస్సై జంగిలి రమేష్ అభినందిచారు.